జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 19 | ఫిబ్రవరి | 2026 ♦ పేజీలు : 4



# గడప, గడపకు కాంగ్రెస్ సంక్షేమం అందించడమే లక్ష్యం... ఎమ్మెల్యే రాగమయి



♦ 30మందికి రూ.30 లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**సత్తుపల్లి ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి)** గడప, గడపకు కాంగ్రెస్ సంక్షేమ,అభివృద్ధి పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 30 మందికి రూ..30 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే

మిగతా 2 లో...



# భూసేకరణ ప్రక్రియ.... వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- నేషనల్ హైవే ప్రాజెక్ట్ పనుల భూసేకరణ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** నేషనల్ హైవే ప్రాజెక్ట్ ల పూర్తికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నేషనల్ హైవే ప్రాజెక్ట్ పురోగతిపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడు తూ,ధాంసలా పురం ఎంట్రీ, ఎక్జిట్ భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. 1.38 ఎకరాల భూసేకరణ కు ప్రక్రియ పూర్తి చేసి,భూమి అప్పగించాలన్నారు.అదనపు భూసేకరణ కు సంబంధించి ప్రిలిమినరీ నోటిఫికేషన్ పబ్లిష్ చేసినట్లు, పిడి ప్రక్రియ ప్రాసెస్ లో ఉన్నట్లు తెలిపారు. మార్చి 15కల్లా పనులు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.నాగపూర్-అమరావతి నేషనల్ హైవే ఖమ్మం-విజయవాడ ప్యాకేజి-1కు సంబంధించి కొనిజర్ల మండలం గోపతి, బోనకల్ మండలం చిన్నబీరవేల్లి గ్రామాల్లో భూమి స్వాధీనానికి చర్యలు చేపట్టాలన్నారు.ఖమ్మం-విజయవాడ ప్యాకేజి-2 కు సంబంధించి మధిర,

మిగతా 2 లో...

# అన్నీ తానై...!

- అంత్యక్రియలలో పాడే మోసి..
- తల్లి కి కొరివి పెట్టిన కూతుళ్లు.



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** మగ వారు లేకపోవటంతో... కవలలు అక్కాచెల్లలు... అన్నీ తానై తల్లి మృత దేహం పాడే మోసి... తల కొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. వివరాలు, ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండ పల్లి మండలం లోని మంగాపురం తండా కు చెందిన తేజావత్ భాగ్య లక్ష్మి (45) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఆమె కు కుమారులు లేకపోవటంతో అంత్యక్రియల పై గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మగ వారు లేరనే దిగులు వద్దని తాము ఆడపిల్లలైనా కుమారులు చేసే కార్యాలు తామే చేస్తామని తన ఇద్దరు కూతుళ్లు లక్ష్మి ప్రసన్న. శ్రీలత (కవలలు) ముందుకు వచ్చారు. 'తల్లి అంత్యక్రియలు అన్నీ తానై నిర్వహించారు. తల్లి మృతదేహం ను పాడే మోశారు. చిన్న కూతురు శ్రీలత తలకొరివి పెట్టారు. సాంప్రదాయం పద్ధతి లో అంత్యక్రియలను నిర్వహించారు. అక్కా-చెల్లలు పాడే మోసే సమయంలో గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

# గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- ♦ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ♦ ఉపాధి హామీ పనులు సకాలంలో పూర్తి చేయాలి
- ♦ రుణాల రికవరీపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ♦ ఈజిఎస్, సెర్ప్, గ్రామ పంచాయతీ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం

మిగతా 2 లో...

# కల్లూరు మున్సిపాలిటీని మోడల్ గా తీర్చిదిద్దండి

- సత్తుపల్లిలో మంత్రి తుమ్మలను కలిసిన కల్లూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్.
- సమావేశంలో పాల్గొన్న డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్



**కల్లూరు ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి:** కల్లూరు మున్సిపాలిటీకి మంచి భవిష్యత్తు ఉన్నదని దీనిని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కల్లూరు మున్సిపాలిటీ

మిగతా 2 లో...

## కల్లూరు మున్సిపాలిటీని మోడల్ గా తీర్చిదిద్దండి



(మొదటి పేజీ తరువాయి...)

నూతన పాలకవర్గాన్ని ఆదేశించారు. సత్తుపల్లిలో ఈరోజు ఉదయం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలను కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ తో పాటు కొత్తగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను తుమ్మల సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు మంత్రి తుమ్మలతో గతంలో కల్లూరు మండలానికి కనీస సౌకర్యాలు లేకపోతే మీరు మంత్రిగా ఉన్న సమయంలోనే రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, చెక్ డ్యాములు లాంటి అభివృద్ధి పనులు చేయడం వలన ఈరోజు అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్నామని తుమ్మలకు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ మీ మున్సిపాలిటీ ని అభివృద్ధి చేయడంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, తుమ్మల అభిమాను అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గడప, గడపకు కాంగ్రెస్ సంక్షేమం అందించడమే లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

నిరుపేదలు ఎంతో అభివృద్ధి చెందారని, గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అమలు పరిచే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. నిరుపేదల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, బోనస్, ఫ్రీ బస్ వంటి బృహత్తర సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అభివృద్ధిలో తోడ్పడుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా బేగం, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తాసిల్దారులు, కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మున్సిపల్ పాలకవర్గం పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఎర్రుపాలెం లలో మిషన్ భగీరథ, అటవీశాఖ లతో స్ట్రక్చర్ ల వాల్యుయేషన్ పూర్తి చేసినట్లు, ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామం, మధిర మండలం నిదానపురం గ్రామాల్లో భూ స్వాధీనానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ భూసేకరణ కు సంబంధించి అవార్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేయాలని అన్నారు. వీధివ్యాపారులకు వెండర్ జోన్ ఏర్పాటుచేయాలని కలెక్టర్ అన్నారు. రోడ్డు భద్రత క్రింద గుర్తించిన 17 జంక్షన్లలో చేపట్టిన భద్రతా చర్యలు నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. పనులకు ముందు, పనుల పూర్తి టర్వ్కాఅత డాక్యుమెంట్ చేసి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, నేషనల్ హైవే పిడి దివ్య, తహశీల్దార్లు సైదులు, రమాదేవి, అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఈజీఎస్, సెర్ప్, గ్రామ పంచాయతీ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి నెల గ్రామంలో పారిశుద్ధ్యం , త్రాగునీటి సరఫరా అనుసరిస్తున్న విధానాలపై సమావేశాలు నిర్వహిస్తూ మినెట్స్ కాపీ లను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 20 వరకు గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాపై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో గుర్తించిన అంశాలను 4 వారాలలో పరిష్కరించి వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రఘునాథ పాలెం, తిరుమలాయపాలెం మండలంలో తక్కువగా ఉపాధి హామీ పనులు జరిగాయని, మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులు క్షేత్ర స్థాయిలో పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, చేసిన పనుల వివరాలను రికార్డులలో నమోదు చేసి సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎంపిడిఓ, ఎంపిఓ, ఏఈ పిఆర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి మండలంలో ఉపాధి హామీ క్రింద క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కాని పనులు క్లోజ్ చేయాలని, పురోగతిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సోషల్ ఆడిట్ కు సమాంతరంగా ఉపాధి హామీ పనులు కూడా జరిగేలా చూడాలని, ఆడిట్ పేరుతో పనుల్లో వేగం తగ్గవద్దని అన్నారు. మహిళలను స్వశక్తి మహిళా సంఘాలలో భాగస్వామ్యం చేసేందుకు నూతన ఎస్.హెచ్.జి. లను ఏర్పాటు చేయాలని, కొత్త ఎస్.హెచ్.జి. లకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని అన్నారు. గ్రామ సమాఖ్య, మండల సమాఖ్యలకు సొంత భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ సమాఖ్య, మండల సమాఖ్య భవనాల నిర్మాణం కోసం కేటాయించే స్థలాలు వివాద రహితంగా ఉండాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎన్.పి.ఏ గ్రూప్ నుంచి డబ్బు రికవరిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. రుణాల రికవరి సీరియస్ గా పరిగణించాలని, మహిళా సంఘాలను రెగ్యులర్ ఫాలో అప్ చేస్తూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ రుణాలు చెల్లింపు చేసేలా చూడాలని అన్నారు. గ్రామాలలో పన్నులు వసూళ్ల పై దృష్టి సారించి ప్రతి గ్రామంలో నిర్దేశిత లక్ష్యం ప్రకారం వంద శాతం పన్ను వసూలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పంచాయతీలకు వచ్చే గ్రాంట్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేయాలని, ఎక్కడ కూడా ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ కె.శ్రీరామ్, డిపిఓ రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయలక్ష్మి, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి

♦ వేంసూరు మండలం చెందిన 55 మంది లబ్ధిదారులు





**వేంసూరు ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి** ద్వారకాపురి కాలనీ – సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో – వేంసూరు మండలం కు చెందిన 55 మంది కీ కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు 55,06,380 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించారు మరియు వేంసూరు మండలం కు చెందిన 38 మంది సి యమ్ ఆర్. ఎఫ్. లబ్ధిదారులకు 12,58,500 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందించిన.... సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు... ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఎ యమ్ సి. చైర్మన్ దోమ ఆనంద్ , వేంసూరు యమ్. ఆర్. ఓ, సత్తుపల్లి యమ్. ఆర్. ఓ. ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి , సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, సోమిరెడ్డి సత్తుపల్లి మరియు వేంసూరు మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళ, యూత్, యన్. ఎస్. యు. ఐ. నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు అండగా కొత్తూరు పాలకవర్గం



**సత్తుపల్లి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** అంగన్వాడి చిన్నారులకు అండగా కొత్తూరు సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి వారి ఆధ్వర్యంలో చిన్నారులకు బకెట్లు, కుర్చీలు, చాప, నిత్యవసర సామాగ్రిని బుధవారం అమలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త పాలకవర్గం ఏర్పడిన తర్వాత అంగన్వాడి చిన్నారులకు చేయూతగా ఉండాలని, వారికి ఎటువంటి అవసరాలు ఉన్నా పంచాయతీ తరపున సహాయంగా ఉంటామని, ఎటువంటి ఇబ్బంది వున్నా తెలియజేస్తే వారికి చేయూతగా ఉంటామని, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, చిన్నారులు ఉన్నారు.

## గాదె సత్యం ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అత్యంత ఆప్తుడు, సీనియర్ నాయకుడు గాదె సత్యనారాయణ మృతి చెంది సంవత్సరం కాలం అయినప్పటికీ, ఆయన ప్రథమ వర్ధంతి కాకర్లపల్లి రోడ్డు లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి చెంది ఏడాది గడుస్తున్నా మర్చిపోలేము అని, రాజకీయంలో మెలకువలు కలిగిన మహానుభావుడని, నాకు మంచి ఆప్తుడని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో మున్సిపాలిటీ పాలకవర్గం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ప్రారంభమైన తపస్ కాల ఉపవాస దీక్షలు

- భక్తి విశ్వాసంతో నిత్యం ప్రార్ధనలో జీవించాలి
- కల్లూరు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సురేష్ జోషి





**కల్లూరు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి** భక్తి విశ్వాసంతో నిత్యం ప్రార్ధనలో జీవించాలని దానధర్మాలు చేస్తూ అత్యంత విశ్వాసంతో 40 రోజులపాటు దీక్షలో విశ్వాసంతో ప్రార్ధన చేయాలని కల్లూరు లిటిల్ ఫ్లవర్ చర్చ్ విచారణ గురువులు రెవ. ఫా. సురేష్ జోషి అన్నారు. కల్లూరు మున్సిపాలిటీలోని లిటిల్ ఫ్లవర్ చర్చి లో అత్యంత భక్తి శ్రద్ధలతో విభూది బుధవారం మొదలు కొని బహిరంగ సిలువ మార్గం గుడ్ ఫ్రైడే వరకు 40 రోజులపాటు కఠిన మైన దీక్షలో పాల్గొని దేవుని యొక్క ప్రేమలో జీవించాలని ఉపవాసకాలంలో దాన ధర్మాలతోనూ, మనం చేస్తున్న దానం కుడి చేత్తో చేస్తే ఎడమ చెయ్యికి కూడాను తెలియనంత భక్తితో ఉండాలని ప్రభువు సన్నిధిలో ప్రార్ధన చేస్తూ 40 రోజులపాటు గడిపే ఉపవాస దీక్షలు ఎంతో పవిత్రతకు ప్రతీక ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధతో ప్రార్ధన జీవితాన్ని గడపాలని పాప విమోచనలకు నిలయంగా ఉపవాస దీక్షలని నూతన జీవితాన్ని పొందేందుకు పాప జీవితానికి స్వస్తి చెప్పి తపస్ కాలంలో నిత్యం జరిగే ప్రార్ధనలలోనూ, సిలువ మార్గంలోనూ, జపమాలలోను, సిలువ ఆరాధనలో ప్రతి ఒక్కరు పాల్గొని విశ్వాసంతో దేవుని ప్రేమను పొందేందుకు ప్రతి ఒక్కరు 40 రోజులపాటు ప్రార్ధనలు చేస్తూ నిత్యం ప్రార్ధనలో ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు జరిగే దివ్య పూజలో క్రైస్తవులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఏదులాపురం నూతన చైర్మన్ వైస్ చైర్మన్ లను అభినందించిన కేకేసి నాయకులు





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** పాలేరు నియోజకవర్గం నూతనంగా ఏర్పాటైన ఎదులాపురం మున్సిపాలిటీ నూతన చైర్మన్గా ఎన్నికైన పోకబత్తిని అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్ తమ్మినేని మంగతాయి, లను అఖిలభారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్( కేకేసి ) ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి, అభినందనలు తెలియజేయడం జరిగింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు,సహకారంతో ఏదులాపురం మున్సిపాలిటీని మరింత అభివృద్ధి కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, జిల్లా నాయకులు విజయ వర్మ, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి గాయాజ్ భాషా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ ప్రభాకర్,నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు, నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ రాజు, నాగేంద్రబాబు,నగర ఉపాధ్యక్షులు వీర గౌడ్, వేణు యాదవ్,ఎస్ పవన్ కుమార్, ముకుందర్,జానీ,పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికై సహకరించండి

- మున్సిపల్ కార్మికులతో చైర్మన్ మోహన్ నాయక్

**కల్లూరు ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** అందరం కలిసి ఐకమత్యంతో కల్లూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని, దానికి కార్మికులు సహకరించాలని కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి లను ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏఐటియుసి జిల్లా నాయకులు దామల దయాకర్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో మోహన్ నాయక్ మాట్లాడుతూ వార్డు సభ్యునిగా, సర్పంచ్ గా పనిచేసిన తనకు పాలనపై అవగాహన ఉందన్నారు. ఇదే సందర్భంలో కార్మికుల ఇబ్బందులను, కష్టాలను దగ్గరుండి చూసినట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ కార్మికుల ఏడు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నట్లు తన దృష్టికి వచ్చింద మున్సిపాలిటీ తొలి సమావేశంలోనే ఈ విషయంపై చర్చించి సమస్యను పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలి. కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు చైర్మన్ వైస్ చైర్మన్ ల దృష్టికి తీసుకువెళ్లారు. జీవో నెంబర్ 14 ప్రకారం జీతాలు చెల్లించినప్పుడు వారికి పీఎఫ్ ఈఎస్ఐ ని కూడా వెంటనే చెల్లించాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను తీర్చాలని వారు ఈ సందర్భంగా కోరారు. కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి తాము కూడా కట్టుబడి ఉన్నామని, మున్సిపాలిటీకి మంచి పేరు తెచ్చేందుకు కార్మికులందరూ కృషి చేస్తారని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. చైర్మన్ వైస్ చైర్మన్ ల తో పాటు కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావును కార్మికులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఓడల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి సయ్యద్ వజీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసా శ్రీకాంత్, శీలం కృష్ణారెడ్డి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాగంటి రాజశేఖర్, మెస్మా నాయకురాలు జొన్నలగడ్డ కుమారి, స్కావెంజర్స్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు★ రేణుక , మలేఖ, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వంశి, కృష్ణ , మున్సిపల్ నాయకులు కంభంపాటి సుధాకర్, చింతపల్లి శ్రీను, కంభంపాటి ప్రకాష్, లక్కినేని ప్రవీణ్, గొల్లమందల యశోద, అంజలి, మణిరాజ్ , చిన్నా తదితరులు పాల్గొన్నారు.



## సంజీవరెడ్డిని కలిసిన ఐ.ఎన్.టి.యు.సి చీఫ్ జనక్ ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ కోటి




**సత్తుపల్లి ఫిబ్రవరి18(ప్రజా జ్యోతి ):** హైదరాబాద్లోని ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆఫీస్లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ స్టేట్ బ్రాంచ్ ఐ ఎన్ టి యు సి 21వ త్రైవార్షిక ప్రతినిధుల మహాసభలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ మరియు ఐ ఎన్ టి యు సి చీఫ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ జనక్ ప్రసాద్ పాల్గొని రాజకీయ తీర్మానం పొలిటికల్ రీ సొల్యూషన్స్ ను ప్రవేశపెట్టారు .ఈ సందర్భంగా వారు ముందుగా ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ—బీజేపీ పాలనలో కార్మిక వర్గం తీవ్రమైన దోపిడీకి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు రక్షణ కల్పించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్గా మార్చడం ద్వారా ఉద్యోగ భద్రత, వేతన హక్కులు, యూనియన్ హక్కులు బలహీనపరచబడ్డాయని విమర్శించారు. 300 మందికి లోపు కార్మికులు ఉన్న సంస్థల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా తొలగింపులకు అవకాశం కల్పించడం, కాంట్రాక్టు విధానం మరియు ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ను ప్రోత్సహించడం వల్ల శాశ్వత ఉద్యోగాలు కనుమరుగవుతున్నాయని తెలిపారు.కనీస వేతనం నిర్ణయంలో రాష్ట్రాల పాత్ర తగ్గించడం, ఓవర్టైమ్ నిబంధనల సడలింపు, కార్మిక సంఘాల నమోదు ప్రక్రియ కఠినతరం చేయడం వంటి చర్యలు కార్మికులను సంఘటితం కాకుండా చేసే కుట్రగా పేర్కొన్నారు. జాతీయ అధ్యక్షులు నాయకత్వంలో ఈ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ పూర్తిగా రద్దయ్యే వరకు దేశవ్యాప్తంగా ఆందోళనలు, సమ్మెలు, మహా ర్యాలీలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.అలాగే గ్రామీణ పేదలకు ఉపాధి హామీ కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎం జి ఎన్ ఆర్ జి ఏను కేంద్ర ప్రభుత్వం క్రమంగా బలహీనపరుస్తోందని, బడ్జెట్ కోతలు, పనిదినాల తగ్గింపు, వేతనాల ఆలస్యం వల్ల గ్రామీణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పని డిమాండ్ చేసిన 15 రోజుల్లో ఉపాధి ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి చెల్లించే పాత నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని, కనీసం 200 రోజుల ఉపాధి కల్పించాలని, వ్యవసాయ అనుబంధ పనులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ పనులను విస్తరించాలని డిమాండ్ చేశారు. వేతనాలను రాష్ట్ర కనీస వేతనాలకు అనుసంధానం చేసి సమయానికి చెల్లించాలని కోరారు.మోడీ—ట్రంప్ ట్రేడ్ ఒప్పందాల కారణంగా రైతు, కార్మిక, చిన్న ఉత్పత్తిదారులపై ప్రతికూల ప్రభావం పడిందని, దిగుమతుల పెరుగుదలతో దేశీయ పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఏర్పడి ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని తెలిపారు.కార్మికులు—రైతులు—ఉద్యోగులు ఐక్యంగా పోరాడితేనే రాజ్యాంగబద్ధ హక్కులు కాపాడుకోవచ్చని, ఐ ఎన్ టి యు సి దేశవ్యాప్తంగా సంయుక్త పోరాటాలకు సిద్ధంగా ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్కు చెందిన పలు రంగాల కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి నాకు గాడ్ ఫాదర్ : చైర్ పర్సన్ అనిత

- మంత్రి సహకారంతో ఏదులాపురానికి భారీగా నిధులు తెస్తా..
- మొదటి మున్సిపాలిటీని మోడ్రన్ గా తీర్చిదిద్దుతా..



**ఖమ్మం రూరల్: ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** మొదటిసారిగా ఏర్పడ్డ ఏదులాపురం మున్సిపాలిటీని మంత్రి రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో భారీగా నిధులు తెచ్చి, పురపాలకాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఏదులాపురం మున్సిపల్ మొదటి మహిళా చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. పొంగలేటి తనకు గాడ్ ఫాదర్ గాడ్ ఫాదర్ తన మీద నమ్మకంతో మొదట గెలుపులోనే చైర్పర్సన్ పదవి ఇచ్చి ఆశీర్వదించారని, ఆయనకు అన్నివేళలా రుణపడి ఉంటానని అన్నారు. తనకు రాజకీయ అనుభవం లేకపోయినా, పరిపాలన విధమైన ఆలోచన ఉందని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా అన్ని వార్డులు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని, మున్సిపాలిటీ సుందరీకరణ తన దేయమమని అన్నారు. గురువారం అనిత నివాసంలో ప్రజా జ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడా రు. పలు ప్రశ్నలకు ఆమె సమాధానం ఇస్తూ, ఉన్నత విద్యావంతులైన అభ్యుదయ భావాలు కలిగిన తన భర్త ఆనందరావు స్వగ్రామం పిండిప్రోలు గ్రామం అని చెప్పారు. ఉన్నత భావాలు కలిగిన కుటుంబం నుంచి వచ్చామని ఆయన ప్రోత్సాహం మేరకే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, రాజకీయంగా ముందుండాలని, ప్రజా సేవకు రాజకీయాలు కేంద్ర బిందువని భావించి పోటీ చేశానని అన్నారు. స్వచ్ఛమైన మనసుతో వచ్చానని తాను తెల్ల కాగితం అని అన్నారు. నిజాయితీగా అవినీతి రహిత పాలన అందిస్తానని అన్నారు. ముఖ్య మంత్రి యనుమల రేవంత్ రెడ్డికి ముఖ్య సహచర మంత్రిగా ఉన్న పొంగులేటి, పాలేరులో ప్రాతినిధ్యం వహించటం, ఎదులాపురం మున్సిపాలిటీ అదృష్టం అన్నారు. మంత్రి నిధుల వరద పారిస్తారని తెలిపారు. ఐదేళ్లు అభివృద్ధి పైనే దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. తన పరిపాలనలో పొరపాట్లు దొర్లకుండ, మీడియా మిత్రులు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

